ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

రైతులకు ఇబ్బందులు రానీయొద్దు: కలెక్టర్ విజయేంద్ర బోయి

హన్వాడ మహమ్మదాబాద్‌లో పర్యటన .. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సర్వే తీరు ఆకస్మిక తనిఖీ

మహబూబ్‌నగర్‌బ్యూరో, నవంబరు20, ప్రభాతవార్త:రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ హన్వాడ, మహమ్మదా బాద్ మండలంలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. హన్వాడ లో పి. ఏ.సి.ఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మహమ్మదా బాద్ లో ఐ కె.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమ శాతం పరీక్షించారు.17 శాతం లోపల తేమ,తాలు,మట్టి లేకుండా నాణ్యతా ప్రమాణాలు ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. సన్న రకం,దొడ్డు రకం వేరు వేరుగా కొనుగోలు చేయాలన్నారు. సన్న రకం గోనే సంచీని ఎర్ర రకం దారం తో,దొడ్డు రకం ధాన్యం పచ్చ దారంతో కట్టాలన్నారు. ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి 48 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహమ్మధా బాద్ మండల కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. సర్వేలో వివరాలు ఏ విధంగా నమోదు చేస్తున్నారు పరిశీలించారు. కుటుంబాల వివరాలు కోడ్‌లు తప్పులు లేకుండా నమోదు చేయాలని అన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

కురుమూర్తి స్వామి సాక్షిగా రూ.2లక్షల

రుణమాఫీ అయ్యిందా..?

- దేవుడి మీద ఒట్లు.. ప్రతిపక్షంపై తిట్లు
- పాలమూరు బిడ్డలు అమాయకులు.. మంచోళ్లు..
- మహబూబ్‌నగర్ పేరును రేవంత్‌రెడ్డి చెడగొట్టే ప్రయత్నం..
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 20, ప్రభాతవార్త: కురుమూర్తి స్వామి సాక్షిగా పంద్రాగస్టు లోగా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసి నా ప్రాంత బిడ్డల రుణం తీర్చుకుంటా అని చెప్పిన హామీ ఏమైందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రశ్నించారు. రుణం తీర్చుకున్నడా..మోసం చేసిండా అని ప్రజలను ఆయన ప్రశ్నించారు. మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం కురుమూర్తి స్వామి ఆలయంలో స్వామి వారి దర్శనం అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. గతంలోనూ కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మాట తప్పాడని, గతంలోనూ 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పాడని, ఇలా కనబడ్డ దేవుడి మీద, చర్చీలు, మసీదుల ఇలా ఒట్లు పెట్టి ఒక్క హామీ అయినా అమలు చేశాడా అని ప్రశ్నించారు. 45నిమిషాలు ప్రసంగిస్తే 50సార్లు కేసీఆర్ ను యాదిచేసుకున్నాడని పేర్కొన్నారు. రేవంత్ పని అయి పోయిందని, ప్రజలు కేసీఆర్‌ను గుర్తుకుచేసుకుంటున్నారని చెప్పారు. మాట తప్పిన సీఎం రేవంత్‌రెడ్డిని క్షమించి ప్రజ లను కాపాడు అని తాను మాజీ మంత్రులు,మాజీ ఎమ్మె ల్యేలతో కలిసి కురుమూర్తి స్వామి వేడుకున్నట్లు తెలిపారు. మొదలు41వేలకోట్ల రుణమాఫీ అని చెప్పి,తర్వాత 31వేల కోట్లు అని చెప్పి బడ్జెట్‌లో 26వేల కోట్లు పెట్టి రుణమాఫీ చేసింది మాత్రం రూ17వేల కోట్లు మాత్రమే అని తెలిపా రు.42లక్షలమందికి రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవం త్‌రెడ్డి, కేవలం20లక్షల మందికి మాత్రమే చేశాడని, ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉందన్నా రు. తాను ఇప్పటికీ రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని రైతులకు చెప్పినమాట ప్రకారం హామీలు అమలు చేయాల ని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు రేవంత్‌కు నక్కకు నాగలో కానికిఉన్న తేడాఉందని,కేసీఆర్ తెలంగాణ తేకుంటే రేవం త్ పీసీసీ అధ్యక్షుడు, నేడు సీఎం అయ్యేవాడా అని ప్రశ్నిం చారు. నేటి పదవులు కేసీఆర్ పెట్టిన భిక్ష అని చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక దేవుడి మీద ఒట్లు.. ప్రతిప క్షంపై తిట్లు తప్పా ఏమైనా చేశాడా అని ఘాటుగా స్పం దించారు. వరంగల్‌లో ప్రవేశపెట్టిన - మిగతా4లో..

రాష్ట్ర ప్రజలకు కురుమన్న దీవెనలు ఉండాలి

మాజీ మంత్రి ఎమ్మెల్యే టి.హరీష్ రావు

చిన్నచింతకుంట, నవంబరు 20 ప్రభాతవార్త: పల్లె ప్రజల ఆరాధ్య దైవం,పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి రాష్ట్ర ప్రజలపై చల్లని చూపు ఉండాలని కురు మన్న స్వామిని వేడుకున్నట్లు మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్‌రావు తెలిపారు.బుధవారం జడ్చర్ల, దేవరకద్ర నియోజ కవర్గాల మీదుగా శ్రీ కురుమూర్తి స్వామి కొండకు చేరుకోగానే అప్పటికే వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు మాజీ మంత్రి ఎమ్మెల్యే టి హరీష్ రావు, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గువ్వ ల బాలరాజ్, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ కార్పొరేషన్ చైర్మన్‌లకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి శ్రీ కురు మూర్తి స్వామి కొండపైకి చేరుకోగానే ఆలయ మర్యాదల్లో భాగంగా ఎమ్మెల్యే టి హరీష్‌రావు,మాజీ మంత్రులకు, ఎమ్మె ల్సీ,మాజీ ఎమ్మెల్యేలకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా స్వామి వారి ప్రధానాలయంలో శ్రీ కురుమూర్తి స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామివారి ప్ర ధానాలయంలో ఎమ్మెల్యే టి.హరీ ష్ రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మె ల్యేలకు దేవస్థాన అధికారులు శాలువాలతో సత్కరించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి,ఆలయ విశిష్టతను వివరించారు. అక్కడి నుంచి స్వామివారి ఉద్దాలమండపానికి చేరుకుని స్వా మివారి పాదుకులను దర్శించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,ఈఆలయ విశిష్టత ఎంతో ఘనమైనద ని,పల్లెవాసుల జాతరగా పేరుగాంచిందని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంతంలో ఉన్న శ్రీకురుమూర్తి స్వామి దేవస్థా నం మరింత అభివృద్ధి చెందేందుకు తమ వంతు కృషి చేస్తా మన్నారు.కొండ దిగువన కార్యకర్తల ఘన స్వాగతంతో కురు మూర్తి గ్రామానికి చేరు కున్నారు.అక్కడ విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరిట రాష్ట్ర ప్రజలను మోసం చేసిన సీఎం రేవంత్ అబద్దాలకోరని, నిత్యం బూతు లు తిడుతూ ప్రజలు చీదరించుకునే స్థాయికి చేరుకున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటివరకు సగం మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయలేదని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నేతలు మాజీ జెడ్పిటిసి వట్టెం రాజేశ్వరి రాము, మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కోట రాము, నాయకులు కరుణాకర్ రెడ్డి, మోహన్ గౌడ్, అజయ్ కుమార్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ మండలాలకు చెందిన పార్టీ ముఖ్య నేతలు, పార్టీ యువత నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వామివారి పాదుకలను దర్శించుకుంటున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీష్‌రావు

స్వామివారి సన్నిధిలో మాజీ మంత్రి టి.హరీష్‌రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు

ప్రజాపాలన కళాయాత్రను

విజయవంతం చేయాలి:కలెక్టర్

గద్వాల,నవంబరు 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కళా యాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం డిసెంబర్ 07 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనుంది. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాయాత్ర ప్రదర్శనల కోసం వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేయగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ బి.ఎం. సంతోష్ బుధవారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం ధరూర్ మండలంలోని భూరెడ్డి పల్లి, మర్లబీడు, ధరూర్ మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ మంగమ్మ ఆధ్వర్యంలో కళాకారులు సంస్కృతిక ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 నుండి డిసెంబర్ 07 వరకు జిల్లాలోని మున్సిపాలిటీలు, అన్ని మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. ప్రతి రోజు మున్సిపాలిటీల్లోని ఆయా వార్డులు, మండలాల పరిధిలోని మూడు గ్రామాల్లో తెలంగాణ సంస్కృతిక సారథి కళాబృందం ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇదే విధంగా గురువారం స్థానిక ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో సాయంత్రం 5 గంటలకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను రాష్ట్రస్థాయి కళాకారులతో ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొనున్నారు.

డేటా ఎంట్రీ పగడ్బందీగా చేయాలి

డేటా ఎంట్రీ గోప్యంగా ఉంచాలి కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 20 ప్రభాతవార్త : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డేటా ఎంట్రీ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమవేశ మందిరం లో డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై డిస్ట్రిక్ట్ మేనేజర్ డేటా ఎంట్రీ నిర్వహణపై శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు సాయంత్రం మండల లాగిన్ లకు యూజర్ ఐ.డి.పాస్ వర్డ్ లను నిదీలీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సాయంత్రం డేట్డా ఎంట్రీ డెమో నిర్వహించి డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. గ్రామాల్లో నిర్వహించిన సర్వే వివరాలను ఎన్యుమరేటర్ లు డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. డేటా వివరాలను గోప్యత గా ఉంచాలని ఆదేశించారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం

వనపర్తి ప్రతినిధి నవంబరు 20 ప్రభాతవార్త : శ్రీరంగాపురం రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్టర్ సతీసమేతంగా శ్రీరంగాపురంలోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకున్నారు. ఆలయం లో కలెక్టర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నా రు. అనంతరం కలెక్టర్ ఆలయ ప్రాం గణంలో కలియతిరిగి పరిసరాలను పరిశీలించారు. ఆలయానికి సమీపం లో ఉన్న సర్వ వర్గ సామూహిక భవ నం, టూరిజం గెస్ట్ హౌస్‌ను పరిశీలించి, అతిథి గృహంను బాగు చేసి వెంటనే వాడుకలోకి తీసు కురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సామూహిక భవనానికి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి వాడుకలోకి తీసుకురావాలన్నారు. తహసీల్దార్ మురళి, ఆలయ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.ధాన్యం తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూ కం వేయాలివరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం శ్రీరంగా పురం మండల పరిధిలో శ్రీరంగాపూర్,నాగరాల,పెబ్బేరు మండలపరిధిలోని చెలిమిళ్లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్ట డంతోపాటు అన్నిరకాల ఏర్పాట్లుచేయాలన్నారు.ధాన్యం క్లీనింగ్‌విషయంలో రైతులకు అవగా హనా కల్పించాలని ఇంచార్జిలకు,వ్యవసాయ అధికారులకు సూచించారు.ఒక కేంద్రంలో - మిగతా4లో..

శీరంగాపురం వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

మధ్యాహ్న భోజనం వికటించి 110మంది విద్యార్థులకు అస్వస్థత

- 16మంది పరిస్థితి సీరియస్
- మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలింపు
- నారాయణపేట జిల్లా మాగనూరు జెడ్పీ హైస్కూల్‌లో ఘటన
- ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా..

మహబూబ్‌నగర్ బ్యూరో, మాగనూరు, నవంబరు 20, ప్రభాతవార్త : మధ్యాహ్న భోజనం వికటించి సుమారు 110 మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన బుధవారం నారాయణ పేట జిల్లా మాగనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకున్నది.

విద్యార్థులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

వివరాల్లోకి వెళ్తే.. మధ్యాహ్న భోజనం తర్వాత విద్యార్థులు ఒక్కొక్కరిగా అస్వస్థ తకు గురై వాంతులు, విరోచనాలు చేసు కోవడంతో మొదట ప్రియాంక, అనిల్ అనే విద్యార్థులు పేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసు పత్రిలో ఫోటోలు వీడియోలు తీయడానికి మీడియాను అనుమతించలేదు. మీడియాపై దురుసుగా ప్రవర్తించారు. కలుషిత ఆహారము తీసుకోవడంతో ఘట న జరిగినట్లు తెలుస్తోంది. ఈ విష యంపై డిఈవో స్పందించి పాఠశాలకు చేరుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెంటనే పాఠశా లకు చేరుకుని 16మంది విద్యార్థులను తన సొంత వాహనంలో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల పరి స్థితి విషమించడంతో అక్కడి నుంచి ఎమ్మెల్యే సొంత వాహనంతోపాటు అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించారు. వంట ఏజెన్సీపై ఎమ్మెల్య వాకిటి తీవ్రంగా మండిపడ్డారు. వీరిపై కఠినమైనటువంటి చర్యలను తీసుకుంటామని ఎంతటి వారైనా వదిలిపెట్టే సమస్య లేదని విద్యార్థుల కు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థి సంఘాల నాయకులు డివైఎఫ్ఐ బాలు, ఎస్ఎఫ్ఐ నరసింహ, ఏబీవీపీ సుమంత్ వివిధ విద్యార్థుల సంఘాల నాయకులు మాట్లాడుతూ వంట ఏజెన్సీపై డీఈఓ, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వంట ఏజెన్సీని - మిగతా4లో..

స్కూల్ బస్సును ఢీ కొట్టిన ట్రాక్టర్

పంట పొలాల్లో పల్టీ కొట్టిన బస్సు

స్వల్ప గాయాలతో బయటపడ్డ చిన్నారులు

బిజినేపల్లి,నవంబరు20 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మేధాను స్ పాఠశాల బస్సు బుధవారం ఉద యం రామ్ రెడ్డి పల్లి గ్రామం లో18 మంది విద్యార్థుల్ని ఎక్కించుకొని వట్టెం మీదుగా బాజీపూర్ వెళ్తున్న క్రమంలో స్కూల్ బస్సును ట్రాక్టర్ ఢీకొట్టడంతో బస్సు పక్కనే ఉన్న పంట పొలాల్లో బోల్తా కొట్టింది. స్థానిక రైతులు తెలిపిన వివరాల మేరకు స్కూల్ విద్యార్థులతో బాజీపూర్ వైపు వెళ్తున్నా క్రమంలో పంట పొలాల నుండి ఒక్కసారిగా ట్రాక్టర్ స్కూల్ బస్సును ఢీకొట్ట డంతో అప్రమత్తమైన స్కూల్ బస్సు డ్రైవర్ మల్లేష్ బస్సును పం ట పొలాల్లోకి మళ్లించాడు. ట్రాక్టర్ వేగంగా వచ్చి గుద్దడంతో బస్సు ఒకసారిగా బోల్తా కొట్టినట్లు చెప్పారు. బస్సులో ప్రయాణిస్తున్న చి న్నారులు హాహాకారాలు చేయడంతో పంట పొలాల్లోని స్థానికులు బస్సు అద్దాన్ని పగలగొట్టి చిన్నారుల్ని కాపాడారు. ప్రమాదం జరిగి న సమయంలో బస్సులో 18మంది విద్యార్థులు ఉండగా బస్సు డ్రైవర్ కూతురు ప్రియాంక, రోహిత్ లకు గాయాలయ్యాయి. ప్రమా దం జరిగిన సంఘటనను చూసి విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకు న్నారు. గాయపడ్డ చిన్నారులను 108 అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయించారు.వట్టెం నుండి బాజీపూర్ వైపు వెళ్లే రహదారి చెట్ల పొదలతో అల్లుకుపోవడం వల్లే పంట పొలాల నుండి వచ్చిన ట్రాక్టర్ స్కూల్ బస్సును ఢీ కొట్టినట్లు స్థానికులు వివరించారు. సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ శ్రీనివాసులు పరిశీలించి కేసు నమోదు చేసినట్లు వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాక్టర్ డ్రైవర్ పరారైనట్లు - మిగతా4లో..

ప్రమాద సంఘటన పరిశీలిస్తున్న డీఈఓ గోవిందరాజులు

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధన దిశగా కృషి చేయాలి

- ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 20 ప్రభాతవార్త:మహిళలు ఆర్థి కంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వి నియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవా రం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముదునూరు, పెద్దకొత్త పల్లి మండలంలోని సాతాపూర్, తెలకపల్లి మండల పరిధిలోని వట్టి పల్లి గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి పథకం శ్రీనిధి బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొంది ఏర్పాటు చేసిన యూనిట్లను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ సందర్శించారు. ముందుగా పెద్ద ముద్దునూర్ గ్రామానికి చెందిన సింధు శ్రీనిధి ద్వారా రూ.2,93, 000ల రుణం పొంది శ్రీ రామ మిల్క్ పార్లల్ ఏర్పాటు చేయగా, అదే గ్రామానికి చెందిన జ్యోతి రూ.1,50,000ల రుణం ద్వారా సాయి సిరిహార్డ్వేర్‌షాప్,రోజ రాణి రూ.1,50,000ల రుణం ద్వారా ఏర్పాటుచేసిన రవి ఫోటోషాప్‌లను కలెక్టర్ సందర్శించి వారు షాపు లను ఏర్పాటుచేయడానికి అయినా ఖర్చు,షాప్‌రెంట్,వర్కెస్ ఖర్చు, నెలవారీ ఈఎంఐ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ గ్రామంలో రూ.2 లక్షల 91వేల రూపాయలతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటుచేసిన సాయిశ్రీ కోడిపిల్లల పెంపకం కేంద్రాన్ని సైతం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు.అక్కడి నుండి తెలకపల్లి మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో వట్టిపల్లి గ్రామానికి చెందిన లలిత శ్రీనిధి ద్వారా రూ.2లక్షల50 వేల రూపాయల రుణం ద్వారా శివాయ రిషిరాజశ్రీ కోళ్ల పెంపకం, ఇంకుబేటర్ ద్వారా కోడి తయారీ విధానాన్ని పరిశీలించారు. తెలక పల్లిలోని విజయ లేడీస్ టైలర్స్, డ్రైక్లినిక్ రోలింగ్ సెంటర్,మూడులక్షల 50వేల రూపాయల, మానస కమ్యూనికేషన్,హనుమాన్ ప్లెక్సీ సెంటర్,మూడు లక్షల రూపాయల, శ్రీనిధి రుణం ద్వారా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి పథ కం ద్వారా నాగర్‌కర్నూలు జిల్లాలో పెరటికోళ్ల పెంపకాన్ని విస్తృతం గా చేపట్టాలని, గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే పనులను స్పీడప్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో జిల్లాలోని మహిళా స్వ యం సహాయక సంఘం సభ్యులను ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సాహ కాలను అందించాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి వారి వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ వెంట శ్రీనిధి అదనపు పిడి లక్ష్మీనారాయణ, డిపిఎం అరుణాదేవి, డిఆర్డిఏ శ్రీనిధి, అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల పెంపకంను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

కమ్యూనికేషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ఆత్మకూరు నవంబరు 20 ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణపూర్ గ్రామ సమీపంలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్టాపనలో మఖ్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో నూతనంగా ప్రతిష్టించినటువంటి కోదండ రామస్వామి విగ్రహానికి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు మంత్రం చరణాలు కొనసాగించి మాజీ ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకొని స్నేహభావంతో కలిసిమెలిసి జీవించాలని ఈసందర్భంగా చిట్టెం రామ్మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆత్మకూరు మండల మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రీ, రవికుమార్ యాదవ్ , టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్, టిఆర్ఎస్‌నాయకులు గడ్డమీద శ్రీనివాసులు, రియాజ్, అలీ , ఆంజనేయులు , మల్లేష్ తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే

6 గ్యారంటీలు మాకు వద్దు ఈ 5 గ్యారంటీలను అమలు చేస్తే చాలు..

కొత్తకోట నవంబరు 20 ప్రభాతవార్త : కొత్తకోట మండలంలో ఉన్న విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు తదితర సమస్యలపై డిఎస్పీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో 90బీసీ ఎస్సీ ఎస్టి కులాలకు చెందిన వాళ్లు ఉన్నారని విద్యా, వైద్యంతో పేదవారు ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ ప్రభుత్వం వెంటనే విద్య, వైద్యం, భూమి, ఉపాధి, ఇల్లు ఐదు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. వీటన్నిటికీ పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కన్షీరాం పేర్లను పెట్టి ఈ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే 6 గ్యారంటీలు మాకు వద్దు ఈ 5 గ్యారంటీలను అమలు చేస్తే చాలు అని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ, మండల అధ్యక్షులు అడ్డాకుల నరేష్, మండల నాయకులు విష్ణు, బాలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలి

బిజెపి రాష్ట్ర నాయకులు నామాజీ

నారాయణపేట టౌన్, నవంబరు 20 ప్రభాతవార్త : గురుస్థానం మహోన్నత మైనదని, అవధూత స్వామి వారి మహిమలు అపారమని ప్రతి ఒక్కరు దైవచింతన అలవారుచుకున్నప్పుడే మానవ జన్మకు సార్థమని బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావ్ నామజీ అన్నారు. బుధవారం పట్టణంలో గల సద్గురు అవధూత నర్సింహ స్వామి వారి 133వ ఆరాధన ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన పల్లకి సేవాలో ఆయన పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు మఠం కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాతం, కాకడ హారతి, రుద్రాభిషేకం బిల్వార్చన, మహా అలంకరణ, హోమం పూర్ణహుతి పల్లకీసేవా, పెద్దఎత్తున భక్తులకు అన్నప్రసద వితరణ, వేదబ్రహ్మణులకు సత్కారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మఠం కమిటీసభ్యులు మహిళలు భక్తులు పట్టణం ప్రజలు పాల్గొన్నారు.

ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్న భక్తులు

గిరిజన నాయకుల అరెస్టు

బిజినేపల్లి, నవంబరు 20 ప్రభాతవార్త : లగచర్ల గిరిజన రైతులను పరామార్శించడానికి వెళ్తున్న లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులను బుధవారం పోలీసుల అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు మాన్యనాయక్ మాట్లాడుతూ భూసేకరణ, పోలీసుల దాడుల్లో గాయపడ్డవారిని పరామర్శించేందుకు వెళుతుంటే అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండల పరిధిలోని రోటిబండ తండా, పులిచెర్లకుంట, మైసమ్మగడ్డ , గడ్డమీది , ఈదులకుంట తండాలోగిరిజనులపై పెట్టిన కేసులను వెంటనే కొట్టివేయాలని, రిమాండ్‌కు తరలించిన గిరిజనులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో లక్ష్మణ్ నాయక్ కిషన్ నాయక్ చిన్ని కృష్ణ హన్యా రాజు రాము పాండు సోమ్లా తదితరులున్నారు.

పోలీసులు అదుపులోకి తీసుకున్న గిరిజన నాయకులు

బాల్యవివాహాలపై కేజీబీవీ పాఠశాలలో అవగాహన

ఆత్మకూరు నవంబరు 20 ప్రభాతవార్త : ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణాపురం గ్రామ సమీపంలో ఉన్నటువంటి కేజీబీవీ పాఠశాలలో బాల్యవివాహాల నిర్మూలనకై బుధవారం రోజు ఆత్మకూర్ సిఐ శివకుమార్ నేతృత్వంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులను సమావేశ పరిచి సిఐ శివకుమార్ మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం చేస్తున్న కృషికి విద్యార్థినీ విద్యార్థులు తోడ్పాటున అందించాలని అంతేకాకుండా ర్యాగింగ్ నిషేధంపై ఉన్నటువంటి విషయాలను సీఐ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు విద్యార్థిని విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి చూపించాలని డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని సిఐ తెలిపారు సమాజంలో జరుగుతున్న చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా విద్యార్థిని విద్యార్థులు గల మెత్తని కేజీబీవీ పాఠశాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే పోలీసు సహాయం కోరి న్యాయం పొందాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేందర్ పోలీసు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య వైద్యం అందించాలి

ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్

ఆత్మకూరు నవంబరు 30 ప్రభాతవార్త : గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చినటువంటి ఆరోగ్యారెంటీలు అవసరంలేదని పేద ప్రజలకు ఉచితవిద్యా వైద్యం అందించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాక రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం రోజు ఆత్మకూర్ తహసీల్దార్ చాంద్ పాషాకు కలిసి ధర్మ సమాజపార్టీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో బీసీఎస్సీఎస్‌టి మైనారిటీ వర్గాల ప్రజలకు కేవలం ఉచిత విద్య ఉచిత వైద్యంతో పాటుగా 200గజాల స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పేద ప్రజల అవసరాలను ఓటు బ్యాంకుగా మలుచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత ఆరు గ్యారెంటీల పేరిట ప్రజలను మభ్యపెట్టడం సరికాదని హితోపలికారు కేవలం ఓటు బ్యాంకు కోసమే ఆరు గ్యారెంటీలను ప్రకటించి ప్రజలను చైతన్యం కాకుండా పాలకవర్గాలు అడ్డుకుంటున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు చదువుకున్న యువతకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించి స్వయం ఉపాధి పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఎనుముల శశి సాయికుమార్ స్టీవెన్ అచల్ తదితరులతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తహసీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన

వెల్దండ, నవంబరు 20 ప్రభాతవార్త: మండల పరిధిలోని గుండాల ఏకలవ్య మోడల్ పాఠశాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్‌తో కలిసి మండల వ్యవసాయ అధికారిని శోభారాణి విద్యార్థులకు వ్యవసాయంలోని మెలుకవలను నేర్పించారు. పొలాలలో సేంద్రీయ ఎరువులనేవాడాలని, మట్టిన మూనాలను ఎలా తీయాలి, వాటిని ఎలా పరీక్షించాలి పరీక్ష ఫలితాలు ఆధారంగా పంటలకు ఎంత మోతాదులో ఏ రకమైన ఎరువులు ఏ పంటలు సాగు చేయాలో నేర్పించి అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి సురేష్‌గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇరవై రోజులుగా కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూపులు

తక్కువ రేట్‌కి ధాన్యం అమ్ముకుంటున్నాం

పాలిచ్చే బర్రెకు గడ్డిపెట్టకుండా దున్నపోతును మేపుతున్నాం

మాజీ మంత్రి హరీష్ రావు తో రైతుల ఆవేదన

కొత్తకోట నవంబరు 20 ప్రభాతవార్త : తక్కువ రేట్‌కి ధాన్యం అమ్ముకుంటున్నాం ఇరవై రోజులుగా కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూస్తున్నాం పాలిచ్చే బర్రెకు గడ్డివేట్టకుండా దున్నపోతును మేపుతున్నామని మాజీ మంత్రి హరీష్ రావు తో మదనాపురం నెలివిడి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం దేవరకద్ర నియోజకవర్గంలోని కురుమూర్తి దేవస్థాన దర్శనానికి వస్తున్నా క్రమంలో మదనాపురం మండలం నేలివిడి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గువ్వల బాలరాజు, మాజీ గురుకులాల కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చెర్మన్లతో కలిసి మాట్లాడారు. వడ్ల ను ఇంకా క్లీన్ గా చేయాలి ఇంకా ఎండ బెట్టాలి అని కొనుగోలు దారులు అంటున్నారని మంత్రుల ముందు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని చంపినికి మా పొట్ట కొట్టడానికి రేవంత్ రెడ్డి ఉన్నాడని గోడును వెళ్ళబుచ్చారు. మేము చేసుకున్న మోసానికి ఘోస పడుతున్నాం, కురుమూర్తి దేవుని మీద ఒట్టు పెట్టి మాట తప్పిండని, రుణమాఫీ సగం మందికి ఇంకా కాలేదని రైతులు అన్నారు. మాకు గిట్టుబాటు ధర లేక సరైన కొనుగోలు కేంద్రాలు లేక కష్టపడి పండించుకున్న సన్న వడ్లు బయటికి అమ్ముకుంటున్నామని రైతులు గొల్ల కృష్ణయ్య, బాల నగన్న, శేషన్న, లక్ష్మయ్య, సత్యమ్మ, రాధమ్మ శాంతమ్మలు ఆవేదనను వెళ్ళబుచ్చారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రైతులకు అది చేస్తా ఇది చేస్తా అని మోసపూరితమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డికి రాబోయే రోజుల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని మండిపడ్డారు. 6 గ్యారెంటీలు అమలు చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశాడని అన్నారు. రైతులకు రైతు బందు వెయ్యకుండా రైతులను మోసం చేశాడని గుర్తు చేశారు. అలాగే కష్టపడి పండించిన దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు కానీ దాన్యాన్ని తీసుకెళ్లడం కానీ కాంట చేయడం లేదని మండిపడ్డారు. రైతులకు 500 వందలు బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వడం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలను మరొక్కసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇటీవల మనం చూశాం రేవంత్ రెడ్డి నియోజకవర్గం లో ప్రజలు ఎలా తిరుగుబాటు చేస్తున్నారో ఈ రోజు ప్రతి ఒక్కరికి తెలుసు అని అన్నారు. తప్పకుండ మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం వస్తది అప్పుడు ప్రతి రైతును కడుపులో పెట్టుకుని చూసుకుంటాం అప్పటిదాకా రైతులకు ఏ కష్టం వచ్చిన కొట్లాడానిక్కే మేము ఉన్నామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నెలివిడి లో రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

మాజీ మంత్రికి తమ గోడును వినిపిస్తున్న రైతులు

కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలి

వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

తర్పలన్ కవర్లు వెంటనే రైతులకు అందజేయాలి

మధ్యాహ్నం 3 గంటల తర్వాతనే కాంటా చేయాలి

ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెబ్బేరు నవంబరు 20 ప్రభాతవార్త : పెబ్బేరు మండల కేంద్రంలో బుధవారం రోజు కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు బుధవారం శ్రీరంగాపురం మండల పరిధిలో శ్రీ రంగాపూర్, నాగరాల గ్రామాల్లో, పెబ్బేరు మండల పరిధిలోని చెలిమిళ్ల లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలని ఇంచార్జిలకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలని సూచించారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. పీపీసీ ఇంచార్జిలు సన్న రకం ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు.

రైస్ మిల్లులను సందర్శించిన కలెక్టర్

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అల్ హాజీ ఆగ్రో ఇండస్ట్రీస్, పెబ్బేరు మండల పరిధిలోని శ్రీ సప్తగిరి ఇండస్ట్రీస్ ను కలెక్టర్ సందర్శించారు. పీపీసీ ల నుంచి వచ్చే ధాన్యం దింపుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయం పై ఆరా తీశారు. పీపీసీ ల నుంచి వచ్చే ధాన్యం తేమ శాతం . సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, శ్రీరంగాపూర్ తాసిల్దార్ మురళి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, వ్యవసాయ అధికారులు, పీపిసి ల ఇంచార్జీలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

రైస్ మిల్లును పరిశీలిస్తున్న కలెక్టర్

పెబ్బేర్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

భూత్పూర్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఘనస్వాగతం

భూత్పూర్, నవంబరు20, ప్రభాతవార్త: బీఆర్ఎస్ రాష్ట్రనేత, మాజీ మంత్రి హరీశ్‌రావుకు బుధవారం ఉదయం భూత్పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మహబూబ్‌నగర్‌జిల్లా సిసికుంట మండలం కురుమూర్తిరాయుడిని దర్శించుకునేందుకు వచ్చిన మాజీ మంత్రి హరీశ్‌రావు భూత్పూర్‌లో కాసేపు ఆగారు. హరీశ్ రావుకు స్వాగతం పలికేందుకు పెద్దఎత్తున తరలి వచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, ముఖ్యనేతలు హరీశ్‌రావుకు ఘనస్వాగతం పలికారు. హరీశ్‌రా వు వెంట మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ లక్ష్మా రెడ్డిలతో పాటు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాల్‌రాజ్, చిట్టెం రాం మ్మోహన్‌రెడ్డిలతో పాటు భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్ రెడ్డి, జిల్లా మత్స్యకార సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ, మాజీ వైఎస్ ఎంపిపి నరేష్‌గౌడ్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్ గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూష సాయిలు, మూష బాలస్వామి, మేకల సత్యనారాయణ, గడ్డం రాములు, వడ్ల బ్రహ్మయ్య , సత్తూర్ అశోక్ గౌడ్, గడ్డం ప్రేమ్‌కుమార్, గడ్డం యాదయ్య, గొడుగు వెంకటరాజు, పులగుర్ల మల్లేష్, మండి ఆటో వెంకటయ్య, మాల విఠల్‌దాస్ వెంకటేష్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, దొబ్బలి శ్రీశైలం తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

భూత్పూర్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం.హెచ్.ఓ

పెబ్బేర్ నవంబరు 20 ప్రభాతవార్త: పెబ్బేరు పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న జనరల్ ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, ఇన్ పేషెంట్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ , ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు, అలాగే ఆసుపత్రిలో స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ లు తక్కువగా ఉన్నారని తొందరలో నియమిస్తామని తెలియజేశారు. ప్రక్కన ఉన్న ఆరోగ్య ఉప కేంద్రము లో జరుగుతున్న చిన్నపిల్లల వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించి, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు అందరికీ వేయాలని అక్కడున్న వైద్య సిబ్బందికి తెలియజేశారు. ఆస్పత్రి ఆవరణలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పినారు కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీహరీనాథ్ రెడ్డి, పల్లెదవాఖన డాక్టర్ చంద్ర శేఖర్, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ

పెబ్బేరు గోదామును తగలబెట్టిన దోషుల సంగతేంటి?

ప్రమాదం జరిగి 8 నెలలైనా నేరస్తులను పట్టుకోని పోలీసులు

గన్నీ బ్యాగులను మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం డ్రామా?

పెద్దనేత వంచన చేరితే దోషులను పట్టుకోరా?

పెబ్బేరు పోలీసుల తీరుపై డిజిపికి ఫిర్యాదు చేస్తాం

బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

పెబ్బేరు నవంబరు 20 ప్రభాతవార్త : పెబ్బేరు మార్కెట్ గోదాంలో అగ్నిప్రమాదం జరిగి7నెలలు గడిచినా నేటికీ నేరస్థులను ఇంకా పట్టుకోలేదని.. దోషులను ఎప్పుడు పట్టుకుని శిక్షిస్తారని బీసీ పొలిటికల్ జెఎసిచైర్మన్ రాచాలయుగంధర్‌గౌడ్ అధికారులను ప్రశ్నించారు. అగ్నిప్రమాదానికి గురైన పెబ్బేరు మార్కెట్ యార్డు గోదామును, కాలిపోయిన సంచులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారిక లెక్కల ప్రకారం గోదాంలో 12.94 లక్షల గన్నీ బ్యాగులు నిల్వ చేయగా అగ్ని ప్రమాదంలో అవి కాలి పోయాయని, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లకు పైగానే ఉంటుందన్నారు. అదేవిధంగా 3 గోదాములు సైతం ఎందుకూ పనికి రాకుండా పోయాయని వాటి నిర్మాణానికి సైతం రూ.10 కోట్లు ఖర్చవుతుందని, వీటన్నింటికీ బాధ్యులెవరని, ఎందుకు వారిని శిక్షించడం లేదన్నారు. అధికారులను ప్రమాద ఘటన వివరాలు అడిగితే తమకు తెలియదని బుకాయిస్తున్నారని, గోదాంలో కరెంట్ కనెక్షన్ లేనందున షాట్ సర్క్యూట్ అవ్వటానికి కూడా వీలులేదన్నారు. ఇన్స్యూరెన్స్ ఉందని దానికి క్లెయిమ్ పెట్టుకున్నామని అధికారులు చెబుతున్నారు. కానీ అందులో 7 లక్షల మేర గన్నీ బ్యాగులు మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం జరిగిందన్న సమాచారం తమకు ఉందన్నారు. ఘటనకు 3 రోజులు ముందు డిఎస్ఓ సెలవుపై ఎందుకెళ్లారని, ఈ కేసు పోలీసులకు అప్పగించినా ఎందుకు ఇంత కాలం కాలయాపన చేస్తున్నారని ఫైర్ అయ్యారు. గతంలో ప్రెస్ మీట్లు పెట్టుకుంటేనే అరెస్టులు చేసిన పెబ్బేరు పోలీసులు.. దోషు లెవరో తమకు తెలిసినా ఇన్ని రోజులుగా ఎందుకు మూగ బోయారని అన్నారు. ఇప్పటికైనా ఈ ఘటనకు కారుకు లెవరో తేల్చక పోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డికి, సంబంధిత మంత్రికి, రాష్ట్ర డీజీపీలను కలిసి వారికి సమస్యను విన్నవిస్తానని అన్నారు. కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, నాయకులు, సితార వెంకటేశ్వర్లు, రాఘవేందర్, యాదగిరి, రమేష్, మ్యాదరి రాజు, నాగరాజు, పరుషరాముడు తదితరులు పాల్గొన్నారు.

కాలిపోయిన గన్ని బ్యాగులను పరిశీలిస్తున్న రాచాలా యుగంధర్

కాలిపోయిన రేకులను చూయిస్తున్న రచాలా యుగంధర్

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

బాలానగర్ నవంబరు 20 ప్రభాతవార్త : బాలానగర్ మండలం ఏడుగుట్టల తండా గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ఉదయం బుజ్జి (38) కుంటలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో భర్త చందర్ తో గొడవ పడి తండా పక్కనే ఉన్న కుంటలో దూకి ఆత్మహత్య చేసుకుందని గ్రామస్తులు తెలిపారు. బుజ్జికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై రాజాపూర్ ఎస్సై రవి నాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బుజ్జి (ఫైల్)

జిల్లా డిసిఆర్బి డీఎస్పీగా ఉమామహేశ్వర్

వనపర్తి క్రైమ్ నవంబరు 20 ప్రభాతవార్త : బుధవారం రోజు వనపర్తి డిసిఆర్బి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉమా మహేశ్వర్ జగిత్యాల జిల్లా మెట్టుపల్లి డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ వనపర్తి జిల్లాకు బదిలీపై వచ్చారు.

వనపర్తిలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

వనపర్తి క్రైమ్ నవంబరు20 ప్రభాతవార్త : ఈనెల 21,22, 23న జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన వనపర్తి పట్టణంలోని సూర్యచంద్ర ప్యాలెస్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. కార్యక్రమానికి ఎక్సైజ్ పర్యాటకశాఖమంత్రి జూపల్లికృష్ణారావు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దా మోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి లు పాల్గొంటారని పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికుడు కుటుంబానికి చైర్మన్ ఆర్థిక సహాయం

గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి

వనపర్తి నవంబరు 20 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో బస్సుల కొరత ఉన్నందున ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. జిల్లా కార్యదర్శి లక్ష్మి పేర్కొన్నారు బుధ వారం ఐద్వా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో లక్ష్మి మాట్లాడుతూ వనపర్తి జిల్లా పల్లె గ్రామాలు గ్రామీణ ప్రాంతాల కు స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా నేటికి బస్సు సౌకర్యం కూడా లేని గ్రామాలు ఇంకా ఉన్నాయని దీనివల్ల మహిళలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని. మహిళలను మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ కొన్ని గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు బస్సులో ప్రయాణించేటప్పుడు మహిళలపై దుర్భాషలాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల ఉమ, శాంతమ్మ ,మంజుల రాణి,పావని ,అనిత తదితరులు పాల్గొన్నారు.

గోనూరు యాదగిరి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

వనపర్తి టౌన్ నవంబరు 20 ప్రభాతవార్త: ఈనెల 13న గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన వనపర్తి పట్టణవాసి గోనూరు యాదగిరి కుటుంబ సభ్యులను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. హైదరాబాదులోని పెల్లిళ్ళో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న యాదగిరి ఉన్నట్టుండి ఆకస్మికంగాకుప్పకూలిపోయారు. కుటుంబసభ్యులు యాదగిరిని ఆసుపత్రికి తరలిం చగా పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. మృతికి గల కారణాలను తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోనూరు రమేష్, గోనూరు రాజు, లక్కాకుల సతీష్, ఎస్ఎల్ఎన్ రమేష్, సత్యశీలా రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

పంట పొలాలలో వరి కొయ్యలను కాల్చకూడదు

గద్వాల నవంబరు 20 ప్రభాతవార్త: పంట పొలాలలో వరి కొయ్యలను కాల్చకూడదని గద్వాల మండల వ్యవసాయ అధికారి ఏ ఈ ఓ కోటేశ్వరి రైతులకు సూచనలు చేశారు. బుదవారం బీరేల్లి లో ఏర్పాటు చేసిన రైతు వేదికలో రైతులకు వరి కొయ్యలను కాల్చకుండ అవగాహణ కల్పించారు. వరి కొయ్యాలను కాల్చడం ద్వార వచ్చే అనర్థాలను ఆమె రైతులకు వివరించారు. వరి కొయ్యలు కాల్చడం ద్వారా తీవ్రమైన కాలుష్యం ఏర్పడుతుందని, గాలిలో విషవాయువులు విరజిమ్మి ఆస్తమా, శ్వాస్వ కోస రోగాలు, క్యాన్సర్ వంటి భయంకమైన రోగాలు వచ్చే అవకాశముందన్నారు. వరి కొయ్యలు కాల్చకుండా పొలంలో ఎస్ఎస్ పి 500g, యూరియా 20 కిలోలు వెదజల్లి 20 రోజుల తరవాత కలియ దున్నాలని ఆమె సూచించారు. దీని వలన నేలలో పోషకాలు పెరిగి, పంటకు అందుతాయన్నారు, అలాగే భూమి గుల్లబారి, పంట కు మెలు చేసే వాన పాములు, సూక్ష్మజీవులు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమములోకాంగ్రెస్ నాయకులు రమేష్ నాయుడు, గౌని రాధాకృష్ణా రెడ్డి,మాజీ సర్పంచ్‌నీలేశ్వర్‌రెడ్డి,బీచుపల్లి, నరేష్‌రెడ్డి, నరసింహ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణంతో అవస్థలు పడుతున్న ప్రజలు

బాలానగర్, నవంబరు 20 ప్రభాతవార్త: బాలానగర్ మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు చేపట్టడంతోప్రజలు, ప్రయాణికులు, వివిధగ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నా రని, వెంటనే ప్రత్యామ్నాయ రోడ్డు దాటే మార్గం చూపిస్తే బాగుంటుందని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం ఈ మేరకు వారు విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లాలన్న రోడ్డు నిర్మాణం దృష్ట తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. చౌరస్తా నందు రోడ్ దాటాలంటే భయంగా ఉందని అటు తాసిల్దార్ ఆఫీస్, ఎంపీడీఓ కార్యాలయాలకు వెళ్లాలంటే వెళ్లలేని దుస్థితి ఏర్పడిందని, జీవీకే నోవపాన్ దగ్గర మలుపుకొని రావాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. వృద్ధులు,చిన్న పిల్లలు చాలా ఇబ్బం దులు పడుతున్నారని పేర్కొన్నారు. తాత్కాలికంగా రోడ్ దాటడానికి మార్గం చూడాలని నేషనల్ హైవే వాళ్లను కోరారు. భవాని మాత టెంపుల్ దగ్గర, లేదా హిల్ పార్క్ దగ్గర యూటర్న్ ఏర్పాటు అయ్యేలా చూడాలని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వెంకటచారి, శ్రీనివాసరావు, గుడిసెలా యాదయ్య, చిల్కమరి నర్సిములు తదితరులు తెలిపారు.

క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

మక్తల్, నవంబరు 20 ప్రభాతవార్త: క్రీడలతో ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, విద్యార్థి దశనుంచే క్రీడల్లో విశేషంగా రాణించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని కర్ని లో పిడి బి.రూప ఆధ్వర్యంలో ఈ నెల 13 నుండి జరుగు తున్న తెలంగాణ 43వ జాతీయ జూనియర్ బాల బాలికల ఖోఖో శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి ఖో ఖో క్రీడాకారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. మారుమూల గ్రామమైన కర్నిలో జాతీయ స్థాయిఖోఖో శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్న పాఠశాల పీడీ బి. రూపను ప్రత్యే కంగా అభినందిస్తూ.. ఒక మహిళ ధైర్యం చేసి ఈ గ్రామంలో జాతీయ స్థాయి ఖోఖో శిక్షణ శిబిరా న్ని ఏర్పాటు చేయడము అభినందనీయమని, ఈ శిక్షణా శిబిరానికి తన వంతుగా రూ.25000 నగదును పిడి బి.రూపకు అందజేశారు. మునుముందు క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘు ప్రసన్న భట్, ఖోఖో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.గోపాలం, బిజెపి మండల అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, ఖో ఖో జాతీయస్థాయి క్రీడాకారులు బి.దీప, బి.శిల్ప, బి.పుష్ప తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రుడి సేవ

దేవరకద్ర, నవంబరు 20 ప్రభాతవార్త: దేవరకద్ర లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీవీరభద్రుడు సేవకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది దేవస్థానంలో స్వామివారి సేవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్యులు నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈఏడాది కూడా స్వామివారి సేవ పవిత్రకార్యక్రమాన్ని కనుల పండువలా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటాన్ని సాంప్రదాయ రీతిలో సర్వాంగ సుందరంగా అలంకరించి అర్చకుడు హరి శంకర శర్మ ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చన నిర్వహించారు. శివాలయంలో కూడా ప్రత్యేక అభిషేకాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కల్వ కన్నయ్య శెట్టి తో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలకు ఆట వస్తువులు వితరణ

వీపనగండ్ల నవంబరు 20 ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలో దీపావళి గంగమ్మ పాము కాటు జాతర పండుగ సందర్భంగా క్రిమి లీగ్ బి.పి.ఎల్. క్రీడాకారుల ఆధ్వర్యంలో క్రికెట్ ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బి.పి.ఎల్. వారియర్స్ క్రికెట్ రన్నర్ టీము రెండవ బహుమతిని 15 వేల రూపాయలు గెలుచుకోవడం జరిగింది. ఈ బహుమతిని అందులో ఉన్న టీం 14 మంది మెంబర్స్ తీసుకోకుండా పాఠశాల విద్యార్థులకు వితరణ చేయాలని ఆ కమిటీ మెంబర్స్ నిర్ణయించుకోవడం జరిగింది అని క్రీడాకారులు తెలిపారు అందులో భాగంగానే వీపన గండ్ల కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు క్రీడా వస్తువులు, డ్రమ్స్ బుధవారం నాడు వితరణ చేయడం జరిగింది. అందులో భాగంగా టీం లీడర్ ఎం నరేష్ వీరబాబు ఎన్ రామ స్వామి సగనమని రవితేజ మాట్లాడుతూ మేము క్రీడల్లో గెలుపొంది నా ప్రైజ్ ను వచ్చిన 15 వేల అమౌంట్ తో క్రీడా సామాగ్రి కొని విద్యార్థినిలకు కస్తూర్బా ఎస్ఓ అరుణ ద్వారా అందజేయాలని నిర్ణయించుకోవడం జరిగిందని దాని ప్రకారంగానే విద్యార్థినులకు అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. క్రీడలలో విద్యార్థినిలు నైపుణ్యం సంపాదించుకోవడం కోసం వారు శారీరకంగా దృఢంగా ఉండే విధంగా ఎక్సైజ్ ,కరాటి లాంటి వాటిలో నైపుణ్యం సాధించాలని వారికి సూచించినట్లు వారు తెలిపారు. కస్తూర్బా పాఠశాల ఎస్ఓ అరుణ మాట్లాడుతూ క్రీడలలో నైపుణ్యం సాధించినప్పుడే విద్యార్థినిలు శారీరకంగా మానసికంగా మంచి ఆలోచనతో ఉంటారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ఎం వీరేష్ ,ఎంఅశోకు ,హోంగార్డ్ అంజి,డిజె శివ,చందు,బత్తుల మహేష్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

గద్వాల నవంబరు 20 ప్రభాతవార్త: సీఎం సహాయ నిధి 36,000 రూపాయల చెక్కును లబ్ధిదా రులకు ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం పరిధిలోని బోయలగూడెం చెందిన నాగమ్మ భర్త నర్సప్ప చికిత్స నిమిత్తం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయం నిధి క్రింద 36,000 వేల రూపాయల చెక్కును అందజేశారు. అదే విధంగా గద్వాల మండలం పరిధిలోని సంగాల గ్రామానికి సంబంధించిన మహిళా కు కళ్యాణ లక్ష్మి చెక్కును లక్ష నూట 116 రూపాయలు.. చెక్కు రూపంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, కౌన్సిలర్స్ దౌలు నరహరిగౌడ్,సుదర్శన్ నాయకులు, గోపిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, గువ్వల గోపాల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌ను కలిసిన డా. ప్రేమ్‌కుమార్

ఇటిక్యాల నవంబర్ 20 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దేశాన్ని పాలించే స్థాయి కి రావాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం మహిళ యునివర్సిటీ చాకలి ఐలమ్మ యునివర్సిటి కి కొత్త గా నియామకమైన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్‌ని మర్యాద పూర్వకంగా సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ యునివర్సిటీ మొదటి వైస్ చాన్సలర్ గా నియమించబడినందు కు హర్షం వ్యక్త చేశారు. అలాగే యునివర్సిటీ లో ఉన్న విద్యార్థినులకు చక్కటి వసతి కల్పించాలని. ఉన్నత విద్య కోసం ప్రోత్సహించాలని మహిళ యునివర్సిటీ అభివృద్ధి కి సహాయ సహకారాలు అందించాలని . యునివర్సిటీ లో ఉన్న పేద , మధ్య తరగతి విద్యార్థుల ఎక్కువ గా ఉన్నందున హాస్టల్ వసతి కల్పించాలని, స్కాలర్షిప్ సౌకర్యం కల్పించాలని. అలాగే పరిశోధనలు ప్రోత్సహించాలని. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ని కోరినట్లు సామజిక ఉద్యమకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.

ఇందిరా మహిళాశక్తి పథకం లక్ష్యాన్ని చేరుకోవాలి

◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు20 ప్రభాతవార్త: ఇందిరా మహి ళాశక్తి పథకం ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహి ళాశక్తి పథకం లక్ష్యాన్ని చేరుకోవాలని గ్రామీణాభివృద్ధి సంస్థ, శ్రీనిధి అధికారులు, డిపిఎంలు, ఏటీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లను కలెక్టర్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరే ట్ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం అమలు తీరుపై శ్రీనిధి అధికారులు, డీపీయంలు, ఏపి యంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లుతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యక్తిగత, గ్రూప్‌ల వారీగా మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని వెల్లడించారు. ఆయా యూ నిట్స్ ఏర్పాటుపై మహిళా సంఘాల బాధ్యులతో మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నెలా టార్గెట్ నిర్ణయించి ముందుకు వెళ్లాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూలు జిల్లాలో 10,960 స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని, జిల్లా లో వ్యక్తిగత ఇందిరామహిళాశక్తి యూనిట్లలక్ష్యం రుణం రూ.435.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్, హాజరైన అధికారులు

06 కోట్లు కాగా, ఇప్పటిదాకా 2958 సహాయక సంఘాల సభ్యుల కు యూనిట్స్ గ్రౌండింగ్ అయ్యాయని, రూ.238.46 కోట్ల రుణాలు అందించామని కలెక్టర్ తెలిపారు. నెలవారీగా టార్గెట్లను నిర్ణయించి జిల్లా టార్గెట్‌ను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలోమహిళా స్వయం సహాయక సంఘాల సభ్య లకు అవగాహన కల్పించి ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించేలా కృషి చేయాలని సూచించారు. మహిళలకు ఉన్న నైపుణ్యంతో కూడిన వ్యాపారాలను ఎంచుకొని వ్యాపారాలలో లాభాలు పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, శ్రీనిధి అదనపు పీడీ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే ఫారాల నమోదులో అపరేటర్ల పాత్ర కీలకం

◆ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం

నారాయణపేట టౌన్, నవంబరు 20 ప్రభాతవార్త: సమగ్ర కుటుంబ ఇంటి సర్వే ఫారాల నమోదులో డాటా ఎంట్రీ ఆపరేటర్ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వివరాల నమోదుపై జిల్లాలోని మీసేవ, కామన్ సర్వీస్ సెంటర్, తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపాలిటీ కార్యాలయాల్లో పనిచేసే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వంద శాతం పూర్తయిన తర్వాత సర్వే ఫారాలలోని అన్ని వివరాలను కంప్యూటర్ల లో నమోదు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అయితే వివరాల నమోదు విషయంలో ఆపరేటర్లు ఎలాంటితప్పులకు ఆస్కారం ఇవ్వ రాదని చెప్పారు. ఈ.బిల వారీగా ఎన్యుమరేటర్లు సేకరించిన ఇంటిం టి వివరాల నమోదు ప్రక్రియ సమయంలో ఆయా ఈ. బీ లకు సంబంధించిన ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్ల సమక్షంలోనే జరుగు తుందని, ఆపరేటర్లు కంప్యూటర్లో నమోదు చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు జాగ్రత్తగా పరిశీలించాలని,ఆ ఫారాలలో ఏం ఉంటే ఆ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

వివరాలనే నమోదు చేయాలని తెలిపారు. కుటుంబ వివరాల నమో దును ఆపరేటర్లు గోప్యంగా ఉంచాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కంప్యూటర్లలో నమోదు చేసిన వివరాలు బయటికి రాకూడదన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేపట్టిందని, దీనిని డాటా ఎంట్రీ ఆపరేటర్లు గుర్తుపెట్టుకుని వివరాలను కంప్యూటర్లలో ఎంట్రీ చేయా లని అదనపు కలెక్టర్ ఆదేశించారు. శిక్షణలో ఈడీఎం విజయ్ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేఫారాల ఎంట్రీ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆపరేటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఓయోగానంద్, శ్రీదేవి,డిపిఓ కృష్ణ పాల్గొన్నారు.

దామరగిద్ద హైస్కూల్‌ను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

నారాయణపేట టౌన్, నవంబరు 20 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని బుధవారం దామరగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ప్రార్థన సమయానికి పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల సమయ పాలన పరిశీలించారు. బాటు ప్రార్థనకు హాజరైన విద్యార్థుల తీరును చూశారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. అనం తరం పాఠశాల సమయానికి ఉపాధ్యాయులు వస్తున్నారా లేదాయని విద్యార్థులచే ఆడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఉపాధ్యా యులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవనన్నారు. మధ్యాహ్న భోజనం పథకం మెనూ ప్రకారం అందజేస్తున్నారా లేదా అని విద్యార్థులకి ఆరా తీశారు అనంతరం రికార్డులు పరిశీలించారు. విద్యార్థులతో ప్రార్థనకు నిలబడి సమయానికి వచ్చిన ఉపాధ్యాయుల, హాజరవు

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని

తున్న విద్యార్థులను గమనించారు. ముఖ్యంగా 9వ తరగతి ప్రశ్నపత్రాలు అడిగాడు. తరగతి గదులనుతిరిగి విద్యార్థులకు ఉపా ధ్యాయులకు సూచనలు చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం సభ్యులు

కొత్తకోట నవంబరు20 ప్రభాతవార్త: సైబర్ నేరాల వల్ల ఎంతో మంది బాల బాలికలు చిన్న వయసులోనే అనేక సమస్యలను ఎదు ర్కుంటున్నారని మహిళ సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డి నేటర్ భాస్కర్ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో బుధవారం కొత్తకోట మండ లంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఉర్దూ మీడియంలో విద్యార్థు లకు సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ..సైబర్ నేరాల వల్ల ఎంతో మంది బాల బాలికలు చిన్న వయసులోనే అనేక సమస్యలను ఎదుర్కుంటు న్నారని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికుల కారణంగా బాలబాలికలు తమ చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. 18 సం నిండిన తర్వాత వివాహం చేసుకోవాలనీ, అలా లేని పక్షంలో బాల్య వివాహనిరోధక చట్టం 2006 ప్రకారం చట్టరీత్యా చర్య శిక్షకు గురవుతారని తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్‌లో చాలామంది విద్యా ర్థులు సోషల్ మీడియాలో ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ లో అజాగ్రత్తగా ఫోటోలను షేర్ చేయడం వల్ల సైబర్ నేరగాలు వాటిని తమ కనుకూలంగా మార్చుకుంటూ అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తారన్నారు. కాబట్టి అమ్మాయిలు తగు జాగ్రత్తలు తీసుకో వాలనీ పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సోషల్ మీడియాలో వివిధలింక్స్ పంపించి ఇబ్బందులకు గురిచేస్తారని, ఓటిపిల పేరుతో, ఓఎల్ఎక్స్, ఫేస్‌బుక్ నకిలీ ఐడిల రూపంలో, మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు పంపి ఆలింక్ క్లిక్ ఎలాంటిలింక్స్ వచ్చినా కూడా వాటిపై న క్లిక్ చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అదే విధంగా స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ మాట్లాడుతూ..టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహి ళలకు గృహహింస 181, పోలీస్ 100,వయోవృద్ధులు సంబంధించి 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

22న బీసీ కమిషన్ చైర్మన్ బృందం మహబూబ్‌నగర్ రాక

గద్వాల నవంబరు 20 ప్రభాతవార్త: సామాజికంగా, ఆర్థికంగా వెను కబడిన తరగతుల వారి పరిస్థితులను తెలుసుకోవడానికి బీసీ కమి షన్ చైర్మన్ వారి సభ్యులు ఈనెల 22న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా లోని సమస్త వెనుకబడిన తరగతుల ప్రజానీకం బీసీ కమిషన్ బృందానికి ఆయా కులాల స్థితిగతులపై తమ అభిప్రాయాలను అందజేయవలసినదిగా కోరారు. వ్యక్తులు నమోదుత, నమోదు కాని సంఘాలు తమ వాదనలకు మద్దతుగా తమ వద్ద ఉన్న సమాచారం, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ ముందు హాజరై తెలియజేయవచ్చని అన్నారు దరఖాస్తు దారులు ధ్రువీకరణ అఫిడవిడ్ రూ.20/ నాన్ జ్యుడిషి యల్ స్టాంప్ పేపర్ పై (6) పత్రాలను సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ నోటిఫికేషన్ కు సంబంధించి పూర్తి సమాచారం వెబ్ సైట్ పై ప్రకటన లభ్యంగా ఉంటుందని తెలిపారు.

శ్రీశైల మల్లికార్జున స్వామి పుస్తకావిష్కరణ

శ్రీశైల మల్లికార్జున స్వామి పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, నవంబరు 20 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని హను మాన్ దేవాలయంలో బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం అధ్యక్షతన దామర్ల బాలసాయిలు తయారుచేసిన శ్రీశైల మల్లికార్జున స్వామి పుస్తకాన్ని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలకుపైగా ఉన్న వ్రాత ప్రతులను పుస్తక రూపంలోకి తీసుకురావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరు ప్రాచీన కళలను ఆదరించాలన్నారు. ఈకార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు చింతల వెంకటరెడ్డి, నాయకులు రాధాకృష్ణ, రఘురాములుగౌడ్, వెంకటయ్య, శీనయ్య గౌడ్,రాంసింగ్,మురళి, శ్రీశైలం,కృష్ణయ్య,కళాకారులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

ఎన్యూమరేటర్లకు సలహాలు, సూచనలు ఇస్తున్న తహసీల్దార్ కార్తీక్‌కుమార్

వెల్దండ, నవంబరు 20 ప్రభాతవార్త: సమగ్ర కుటుంబ సర్వేను పక డ్బందీగా నిర్వహించాలని తహసిల్దార్ కార్తీక్‌కుమార్ పేర్కొన్నారు. వెల్దండ మండలం కొట్ర గ్రామంలో సమగ్ర సర్వేను తహసీల్దార్ కార్తీక్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీ ల్దార్ కార్తీక్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తప్పులు లేకుండా పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఈనెల 24వతేదీవరకు సర్వేపూర్తి చేయాలనిఏన్యూమరేటర్లకు సూచిం చారు. కార్యక్రమంలో ఏపీవోఈశ్వర్‌జి తోపాటుతదితరులు ఉన్నారు.

వైభవంగా హిందూ చైతన్య రథయాత్ర

దేవరకద్ర,నవంబరు 20 ప్రభాతవార్త: లాల్ కోటలో తెలంగాణ ధర్మ జాగరణ సమితి పాలమూరు విభాగ్ ఆధ్వర్యంలో మంగళ వారం రాత్రి హిందూ చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వడ్ల గోవర్ధన్ చారి గురు స్వామి శిష

కళాశాలకు కంప్యూటర్ వితరణ చేసిన జూపల్లి అరుణ్

కొల్లాపూర్,నవంబరు20 ప్రభాతవార్త: కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అవసరాల నిమిత్తం కంప్యూటర్ ను రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ వితరణ చేశారు. బుధవారం కొల్లాపూర్ పట్టణంలోని ఫౌండేషన్ కార్యాలయంలో కళాశాల సిబ్బందికి కంప్యూటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ దశరథం కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. కళాశాల అభివృద్ధి కోసం ఖచ్చితంగా సహకరించి అవసరమైనవి ఏర్పాటు చేస్తామని జూపల్లి అరుణ్ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్ లు నాయకులు ఉన్నారు.

స్కూల్ బస్సును ఢీ కొట్టిన ట్రాక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

వివరించారు. స్కూల్ బస్సు ప్రమాద సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి ప్రమాదంలో గాయపడ్డ చిన్నారుల క్షేమ సమాచారాన్ని తెలుసుకొని గాయపడ్డ చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు.డీఈఓ గోవిందరాజులు స్కూల్ బస్సు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రమాదానికి గురైన చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై ఫోన్‌చేసి తెలుసుకున్నారు.రాష్ట్ర విద్యాశాఖఉన్నతాధికారులకు ప్రమాద సంఘటనపై ఫోన్ ద్వారా వివరించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల రవాణా సదుపాయాల కు వినియోగిస్తున్న ప్రైవేటు బస్సుల కండిషన్, కాలపరిమితి, డ్రైవర్ల ఫిట్నెస్ లపై తనిఖీలు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా రవాణా అధికారి కి లేఖ రాయనున్నట్లు డిఇఓ గోవిందరాజులు తెలిపారు.విద్యార్థుల భద్రతా, పరిరక్షణపై నిర్లక్ష్యం వహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీస్ జారీ చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం

మొదటి పేజీ తరువాయి భాగం..

ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని తెలిపారు. మిల్లర్లు ధాన్యం దింపుకున్న తర్వాత తప్పకుండా ట్రక్ షీట్ పత్రాన్ని ఫోటో తీసి పిపిసికి పంపాలని సూచించారు. వారు ఫోటో పంపితేనే రైతులకి సకాలంలో నగదు అందుతుందని, లేదంటే రైతులకు నగదు అందడంలో ఆలస్యం అవుతుందని చెప్పారు. కాబట్టి రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకున్నట్లుగా ట్రక్ షీట్ ఫోటో పంపాలన్నారు.ఎఫ్ సి ఐ కి ఇవ్వాల్సిన పెండింగ్ సీఎంఆర్ త్వరగా అప్పగించాలన్నారు. సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, శ్రీరంగాపూర్ తాసిల్దార్ మురళి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, వ్యవసాయ అధికారులు, పీపిసి ల ఇంచార్జీలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

మధ్యాహ్న భోజనం వికటించి 110 మంది విద్యార్థులకు అస్వస్థత

పాఠశాల ప్రాంగణంలో వంటగది ముందు పాడైపోయిన అన్నం

పాఠశాల ప్రాంగణంలో ఇలా చెత్తకుప్పలతో కూడిన దృశ్యం

మొదటి పేజీ తరువాయి భాగం..

మార్చాలని వారిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఘటనపై సీఎం ఆరా..

మాగనూరు జెడ్పీ హైస్కూల్ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై తనకు రిపోర్ట్ అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

బీచుపల్లిలో అధిక వాహన పార్కింగ్ చార్జీలు వసూలు

ఇటిక్యాల నవంబరు20 ప్రభాతవార్త: మండల పరిధిలోని బిచుపల్లి పుణ్యక్షేత్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం, కోదండ రామాలయాలకు వెళ్లే వాహనదారుల కు 2 చోట్ల టోల్ ఛార్జ్ వసూలు చేయడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందుకు పుష్కర ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన వాహన పార్కింగ్ టోల్ చార్జి వసూలను తొలగించాలని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు తిమ్మాపురం గ్రామానికి చెందిన నారాయణ నాయుడు మరి కొంతమంది కలిసి ఫిర్యాదు చేశారు. బుధవారం తిమ్మాపురం గ్రామానికి చెందిన నారాయణ నాయుడు మరి కొంతమందితో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో బీచుపల్లి పుణ్యక్షేత్రానికి ప్రతినిత్యం వెళ్లే వాహనదారులకు 2 చోట్ల వాహనాల టోల్ ఛార్జ్ వసూలు చేస్తున్నారని పుష్కర ఘాటు సమీపంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ వాహనాలకు కారు. ఆటో. ట్రాక్టర్లకు 30 రూపాయలు వసూలు చేయాలని బస్సులకు 50 రూపాయలు వసూలు చేయాలని గ్రామపంచాయతీ నుండి తీర్మానాలు కూడా చేశారని అయినా అందుకు విరుద్ధంగా 3 టైర్లు. 4 టైర్ల వాహనాలకు 50 రూపాయలు. బస్సులకు 100 రూపాయల చొప్పున పార్కింగ్ చార్జీలను అధికంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదులో వివరించారు. కాగా రాష్ట్రంలో ఉన్న ప్రతి పుణ్యక్షేత్రంలో ఒకే చోట పార్కింగ్ వాహనటోల్ వసూలు చేస్తారని కానీ బీచుపల్లిలో 2 చోట్ల పార్కింగ్ టోల్స్ ఉన్నాయని పుణ్యక్షేత్రానికి దర్శనానికి వచ్చేభక్తులకు అధికంగా వాహనాల పార్కింగ్ టోల్ వసూలు చేయడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని అందుకు పుష్కర్ ఘాట్ వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ టోల్ వసూల్‌ను తొలగించాలని భక్తులకు న్యాయం జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణకు ఇచ్చిన ఫిర్యాదులో ఆయన వివరించారు.

మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్, నవంబరు 20 ప్రభాతవార్త: మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా మాలల ఆత్మగౌరవ సభ కన్వీనర్ డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మాలల సింహ గర్జన సమీక్ష సమావేశంలో డాక్టర్ చెన్నయ్య మాట్లాడుతూ గతంలో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలో మాలల ఆత్మగౌరవ సభ విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. అదే తరహాలో మాలల సత్తా చాటే సమయం ఆసన్నమైందని, డిసెంబర్ 1న హైదరాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో 30 లక్షల మందితో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల నాయకులకు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టులో 341 ఆర్టికల్ పార్లమెంట్లో సమీక్ష జరిగిన తర్వాతనే ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని అవేవీ జరగకుండా బిజెపి ప్రభుత్వం మందకృష్ణ మాదిగ మాటలు విని మాలలకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. 30 సంవత్సరాల నుంచి మాలలు మౌనం పాటించడం కారణంగానే మందకృష్ణ మాదిగ అదే అదునుగా చేసుకొని నేడు ఎస్సీ వర్గీకరణ బిల్లు పేరు మీద మాలలకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలఎ ్డం ఏమిటని మాలఎమ్మెల్యేలను అవమానపరిచినట్లేనని ఖచ్చితంగా సిఎం రేవంత్‌రెడ్డికి మాలలు సత్తా ఏమిటో చాటాలని పిలుపునిచ్చారు. మాలలందరూ ఐక్యమై పోరాటానికి సిద్ధం కావాలని, గ్రామస్థాయిలోఉన్న మాలనాయకులు జనసమీకరణ నిర్వహించి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు పంచాల చంద్రశేఖర్, ఎడ్ల కృష్ణయ్య, జెట్టి వెంకటేష్, జెట్టి శ్రీనివాసులు, కరుణ, మహేష్, వినోద్ పాల్గొన్నారు.

22న బీసీ కమిషన్ ఛైర్మన్ బృందం మహబూబ్‌నగర్ రాక

గద్వాల నవంబరు 20 ప్రభాతవార్త: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి పరిస్థితులను తెలుసుకోవడానికి బీసీ కమిషన్ ఛైర్మన్ వారి సభ్యులు ఈనెల 22న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.జోగుళాంబ గద్వాల జిల్లా లోని సమస్త వెనుకబడిన తరగతుల ప్రజానీకం బీసీ కమిషన్ బృందానికి ఆయా కులాల స్థితిగతులపై తమ అభిప్రాయాలను అందజేయవలసినదిగా కోరారు. వ్యక్తులు నమోదుత,నమోదు కాని సంఘాలు తమ వాదనలకు మద్దతుగా తమ వద్ద ఉన్న సమాచారం,సమర్పణలు,అభ్యర్థనలు,సలహాలు, ఆక్షేపణలనుకమిషన్ ముందు హాజరై తెలియజేయవచ్చని అన్నారు.దరఖాస్తు దారులు ధ్రువీకరణ అఫీడవిడ్ రూ.20/ నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ పై (6) పత్రాలను సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ నోటిఫికేషన్ కు సంబంధించి పూర్తి సమాచారం వెబ్ సైట్ పై ప్రకటన లభ్యంగా ఉంటుందని తెలిపారు.

పిఎఎల్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల

నారాయణపేట టౌన్, నవంబరు 20 ప్రభాతవార్త: ఆసుపత్రులల్లో సమస్యలు పరిష్కారం చెయ్యాలని కోరుతూ బుధవారం దామరగిద్ద మండలం ఉడ్మల్ గిద్ద గ్రామంలో పి వై ఎల్ ఆధ్వర్యంలో వాల్ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యూజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ హాస్పటల్లో ఫీజులు దోపిడి అరికట్టాలి. ప్రభుత్వ హాస్పిటల్స్‌ను బలోపేతం చేయాలి.ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండాలి. ప్రతి ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఉండేటట్లు డాక్టర్లు, నర్సులు నియమించాలన్నారు. నిరుపేదలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు యం.రాజు, వెంకటేష్, రాము, తాయప్ప, పి.మోనేష్,నారాయణ , అశోక్,తరుణ్,అబ్దుల్,సిద్దప్ప,వెంకటప్ప తదితరులు ఉన్నారు.

మొదంపల్లి శివాంజనేయ దేవాలయాన్ని సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

శివాంజనేయ దేవాలయాన్ని సందర్శిస్తున్న ఎంపి డికె అరుణ

దేవాలయాన్ని సందర్శించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి

బాలానగర్, నవంబరు 20 ప్రభాతవార్త: బాలానగర్ మండలం మొదంపల్లి గ్రామంలోశివాంజనేయ దేవాలయాన్ని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సందర్శించారు. డీకే అరుణ మాట్లాడుతూ శివలింగాన్ని ధ్వంసం చేయడం వెనక ఉన్న కుట్రఏంటో ప్రజలకు, సమాజానికి తెలియాల్సిన అవసరం డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు స్థానిక బిజెపి నాయకులు, గ్రామస్తులతో కలిసి శివాల యాన్ని సందర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీసి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి మతమార్పిడులను సమా జంలో ఎవరు ప్రోత్సహించకూడదని, అశాంతి అలజడి సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి సూచిం చారు. రెవెన్యూశాఖ, పోలీసుశాఖ సమన్వయంతో వ్యవహరించి శివలింగం ధ్వంసం వెనుక ఉన్న కుట్రలు ఏంటో తేల్చాలని ఆమె డిమాండ్ చేశారు.చెడు దురుద్దేశంతోనే ఇలాంటి ఘటనలకు పాల్పడ్డారని, అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే ఉండకూడదని, అలా చేయడానికి దాగిన కుట్రలేంటో తెలియాలని స్పష్టం చేశారు.బిజెపి ఇలాంటి వ్యవహారాలను తీవ్రంగా ఖండిస్తుందని భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని ఆమె కోరారు. అనిరుద్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం అని, దేవాలయం, మసీదు, చర్చి లాంటి ప్రాంతాల్లో భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరు పూనుకున్న వదిలిపెట్టే ప్రసక్తే లేదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడితే కాళ్లు చేతులు తానే విరగ్గొట్టి జైలుకు పంపిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లిఅనిరుద్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం రాత్రిబాలానగర్ మండలం మొదంపల్లిగ్రామంలోని శివాంజనేయ దేవాలయంలో శివలింగాన్ని ధ్వంసం చేయడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు కూడాతాను సీరియస్‌గా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.మతసామరస్యంతో గ్రామంలో స్నేహభావంవెల్లి విరుస్తుందని,కొందరి వ్యక్తులవల్ల శాంతియుత వాతావరణం చెడిపోతుందని స్పష్టం చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎవరు కూడా ఇలాంటి సంఘటనలుపాల్పడిన పార్టీల కతీతంగా ఖండించాలని, వీటిని అసలు సహించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గతంలోగ్రామ శివాలయానికి5 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం దేవాలయానికి ఐదు లక్షలు ఇస్తానని, వెంటనే పున ప్రతిష్ట నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

మైనర్లు వాహనాలు నడిపితే వారి కుటుంబ పెద్దలపై కేసు నమోదు

■ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైమ్ నవంబరు 20 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని ట్రాఫిక్ నిబంధనలు వాహనదారుల సౌకర్యం, రోడ్డు ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసినవని, ప్రతిఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు కళాశాలలో వనపర్తి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఉల్లంఘన పై అవగాహన కార్యక్రమంలో వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డు ప్రమాదాలునివారణ అనే అంశంపై అవగాహన కలిపించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు అనేక రకాల కారణాలుంటాయని ఇందులో ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన లేకపోవడం లాంటివి ప్రధాన కారణాలని చెప్పారు.అలాగే జిల్లాలో చాలా మంది వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని ఇకనైనా తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఎస్పీ అన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణించడం నేరం వాహనం నెంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నెంబర్‌ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ పై అసభ్యకరమైన రాతలు రాయడం, నెంబర్ కనిపించకుండా చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తామన్నారు వాహనాలకు నెంబర్ ప్లేట్ పెట్టకపోవడం వలన నేరగాళ్లకు అవకాశం కల్పించిన వారమవుతామని ప్రజలు గుర్తించాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే,సంబంధిత కుటుంబ పెద్దలపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తప్పించుకునే ప్రయత్నంలో మరిన్ని ఇబ్బందులు తప్పవు. అన్నారు విద్యార్థులు ప్రయాణం సాఫీగా సాగడానికి రోడ్లపై

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

నిలబడి విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులకు ప్రతిఒక్కరు సహకరించాలి.వాహనాలపై ప్రెస్,పోలీసు పేరిట స్టికర్స్ పెట్టుకు నేవారిని గుర్తించేందుకు త్వరలోనే స్పెషల్ డ్రైవ్ తల్లిదండ్రులు తమ పిల్లల జీవన శైలిపై కుటుంబ పెద్దలు దృష్టి పెట్టడం వలన పలు అనర్థాలను నివరించుకోవచ్చు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారిపై కఠిన తీసుకుంటామని తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు విద్యార్థినిలు నేటికాలంలో ప్రేమ పేరుతో మోసపోవడం, ఆత్మహత్యలు చేసుకోవడం, సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం, భవిష్యత్తు నాశనం చేసుకోవడం జరుగుతుంది. కావున విద్యార్థినిలు విద్యార్థిదశలో ప్రేమ, సెల్‌ఫోన్ వినియోగం తగ్గించుకుని చదువుపై శ్రద్ధకనబరచాలని సూచించారు. చాలా మంది విద్యార్థులు నిరుపేద కుటుంబం నుంచి వచ్చి చదివి మేధావులైన వారు ఈరోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉన్నారని తెలిపారు.షీటీమ్‌లు పూర్తిస్థాయిలో పని చేస్తున్నాయని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, ఎం, క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్, ట్రాఫిక్ ఆర్ఎస్సై, సురేందర్,ట్రాఫిక్ ఏఎస్సై, నిరంజన్, రావుస్ జూనియర్ కళాశాలప్రిన్సిపాల్,రాంకుమార్,జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు

ఇటిక్యాల నవంబరు20 ప్రభాతవార్త: ఏఐసీసీ కార్యదర్శి చత్తీస్‌గడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జన్మదిన పురస్కరించుకుని బుధవారం ఇటిక్యాల, ఎర్రవల్లి మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఎర్రవల్లిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎర్రవల్లి మండల కేంద్రంలో అల్లంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ జోగుల రవి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్. ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుక జరుపు కున్నారు. ఇదే సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా కొంతమంది యువత రక్తదానం చేయగా యువతను అభినం దించి వారికి ప్రశంసా పత్రం అందజేశారు. ఎర్రవల్లి చౌరస్తాలో భారీగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కటౌట్‌ను కూడా అభిమానులు ఏర్పాటు చేశారు.అలాగే ఇటిక్యాల మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రభాకర్ రెడ్డి. జైపాల్ రెడ్డి.జయ చంద్రారెడ్డి.రామచంద్రారెడ్డి.మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ప్రభాకర్, రాజు, మద్దిలేటి యాదవ్ లు కలసి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జన్మద్దిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుక ఘనంగా జరుపుకున్నారు. అంతేకాక బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన

రక్తదానం చేసిన యువతకు ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజానాయకుడిగా ఉండాలని ఆంజనేయ స్వామిని కోరుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శ్యామ్ సుందర్ రావు, అడ్డాకుల రాము, వెంకటేష్, మద్దిలేటి యాదవ్. శేఖర్ తదితరులు ఆలయంలో పూజలు చేశారు. అలాగే శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వడ్డేపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాత రామకృష్ణారెడ్డి. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్. జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జోగులాంబ ఆలయ ధర్మకర్త సభ్యులు నాగశిరోమణి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జన్మదినవేడుకను ఘనంగాజరుపుకున్నారు.. అల్లంపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జన్మదిన ఘనంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకల్లో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు. జోగులంబ ఆలయ ధర్మకర్త సభ్యులు. కాంగ్రెస్ పార్టీ మండలపార్టీ అధ్యక్షులు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

డయాబెటిక్ రోగులను గుర్తించి వారికి సరైన మందులు అందించాలి

■ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అల్లే శ్రీనివాస్

వనపర్తి క్రైమ్ నవంబరు20 ప్రభాతవార్త: ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీల నమోదు నుంచి డెలివరీ అయ్యేంత వరకు విధిగా వారికి అందించాల్సిన సేవలను తూచా తప్పకుండా పాటించాలని డయాబెటిక్ రోగు లను గుర్తించి వారికి సరైన మందులు అందించాలనీ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి అల్లే శ్రీని వాస్ అన్నారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులకు వివిధ ప్రోగ్రాంలోపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాస్ మాట్లాడుతూ..జిల్లాలోని ప్రతి ఒక్క ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ వైద్యులు,12 ప్యాకేజెస్ సర్వీస్ను పూర్తిస్థాయిలో అమలు చేసి పురోగతి సాధించాలని అన్నారు. ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీల నమోదు నుంచి డెలివరీ అయ్యేంతవరకు విధిగా వారికి అందించాల్సిన సేవలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని మిషన్ మధుమేహ కార్యక్రమంలో భాగంగా ప్రతిఇంటికి వెళ్లి వారికి డయాబెటిస్ పరీక్షలు నిర్వహించాలనీ దానితోపాటుగా వారికి మందులను అందించాలన్నారు. యుష్మాన్ ఆరోగ్యం మందిర్ పరిధిలో, వైద్య సేవలను పగటి పనిగా నిర్వహించి పురోగతిని సాధించాలని పేర్కొన్నారు.అదే విధంగా జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ..జిల్లాలో ప్రస్తుతం ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న మిషన్ మధుమేహ పరీక్షలో భాగంగా అన్నింటికి డయాబెటిస్ కన్ఫర్మేషన్ టెస్టు నిర్వహించి వారిని డయాబెటిక్ రోగులుగా గుర్తించి వారికి సరైన మందులు అందించాలని విధిగా ఆన్లైన్లో వీరి వివరాలను తప్పకుండా నమోదు చేయాలని తెలిపారు.అనంతరం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల మాట్లాడుతూ.గర్భిణీ స్త్రీల యొక్క వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ వారి యొక్క చెకప్స్ తప్పకుండా జరిగేటట్టు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులు ఏఎన్ఎంలు ఆశాలు చూసుకోవాలని,వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రిస్క్ కేసులు ఏమైనా ఉన్నాచో వారికి సరైన జాగ్రత్తలు తీసుకొని ప్రసవాలు జరిగేటట్లు చొరవ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామచంద్రారావు డాక్టర్ మంజుల, స్టాటిస్టికల్ ఆఫీసర్ నార్యానాయక్, జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు, ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్ మహేశ్వర చారి డిడిఎం గిరిజ, పరశురాములు అశోక్ పాల్గొన్నారు.

పోలీసు క్రీడా మైదానానికి సహాయ సహకారాలు అందిస్తాం

వనపర్తి క్రైమ్ నవంబరు 20 ప్రభాతవార్త: పోలీస్ క్రీడా మైదానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ కొత్త కాపు శివసేనరెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పోలీసులకు క్రికెట్,వాలీబాల్ కిట్లను అందజేసిన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ అనంతరం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణంలోని క్రీడమైదానాన్ని పరిశీలించారు. క్రీడా మైదానం అభివృద్ధి ప్రణాళికను గురించి ఎస్పీ తో చర్చించారు. పోలీసు క్రీడా మైదానం అభివృద్ధి కోసం తెలంగాణ క్రీడలవిధుల నుండి సహాయ సహకారాలు అందజేస్తామని